



www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025 RNI NO APTEL/2016/69526

సంపుటి : 08 సంచిక : 272 వైఎస్ఆర్/కడప శుక్రవారం 19 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 272 YSR/KADAPA Friday 19 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


**తరణం శుభమస్తు**

**శుక్రవారం జూలై 19,2024**

శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం – గ్రీష్మ ఋతువుఆషాఢ మాసం – శుక్ల పక్షంతిథి : త్రయోదశి సా6.01 వరకువారం : శుక్రవారం (భృగువాసరే) నక్షత్రం : మూల రా2.31 వరకుయోగం : ఐంద్రం తె3.07 వరకుకరణం : కౌలువ ఉ6.06 వరకు తదుపరి తైతుల సా6.01 వరకుదుర్ముహూర్తము : ఉ8.13 – 9.04రాహుకాలం10.30–12.00 యమగండ/కేతుకాలం : మ3.00 – 4.30

సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

# భారత్ శక్తిమంతమైన దేశం.. వారి ప్రజల ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం:

## రష్యా

ఐరాస: జులై 18. (తరణం బ్యూరో)బయటి శక్తుల ప్రభావం లేకుండా దేశ ప్రయోజనాలు, తమ భాగస్వాములను స్వయంగా నిర్దేశించుకోగల శక్తిమంతమైన దేశం భారత్ అని రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ అన్నారు.మాస్కోతో ఉన్న చమురు సహకారం వల్ల భారత్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని తెలిపారు. ఇటీవల ప్రధానమంత్రి మోదీరష్యా పర్యటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కొట్టిపారేశారు.రష్యా పస్తుతం ఐరాస భద్రతా మండలికి అధ్యక్ష హోదాలో ఉంది. ఈనేపథ్యంలో వివిధ సమావేశాలకు అధ్యక్షత వహించేందుకు లావ్రోవ్ న్యూయార్క్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మోదీ రష్యా పర్యటన, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై వస్తున్న విమర్శల గురించి విలేకరులు ఆయన వద్ద ప్రస్తావించగా పైవ్యాఖ్యలు చేశారు. మోదీ జులై 8–9 తేదీల్లో రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపిన ఆయన పలు ద్వైపాక్షిక అంశాలపై సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.మోదీ రష్యా పర్యటనపైజెలెన్స్కీ విమర్శలు గుప్పించారు. ఉక్రెయిన్‌లో మారణహోమం సృష్టిస్తున్న పుతిన్‌ను (%ూబ్‌అఱ%) మోదీ ఆలింగనం చేసుకోవడం తనను తీవ్ర నిరాశకు గురిచేసిందని వ్యాఖ్యానించారు. ఆయన



వ్యాఖ్యలపై భారత్ అభ్యంతరం వ్యక్తంచేసింది. దిల్లీలోని ఉక్రెయిన్ రాయబారికి తమ అభిప్రాయాన్ని తెలియజేసింది. ఈ విషయాన్ని తాజాగా లావ్రోవ్ ప్రస్తావించారు. జెలెన్స్కీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. భారత్ అన్ని విషయాల్లో సక్రమంగానే ఉందని వ్యాఖ్యానించారు.

# ఆ నిధులు రుణమాఫీకే.. ఇతర అప్పులకు జమచేయొద్దు

## : డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: జులై 18 (తరణం బ్యూరో) రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించాలని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు.ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు.''ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 4 గంటలకు 11 లక్షలకు పైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకేసారి ఇలా రికవరీ కావడం చరిత్ర..అధికారంలోకి వచ్చేముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా నేను రైతు రుణమాఫీ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లాం. ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నాం. రూ.31వేల కోట్ల నిధులను 40లక్షల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర. కార్పొరేట్ బ్యాంకింగ్‌లోనూ ఇంతలా ఒకేసారి జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం. రైతుల తరహాలోనే బ్యాంకర్లు కూడా పండుగ చేసుకోవాలి. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతోంది. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని.. భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి. రుణాలు ఇచ్చే విషయంలో ఎక్కడా అశ్రద్ధ చూపొద్దు. లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలి'' అని భట్టి విక్రమార్క సూచించారు.

# ట్రంప్‌ను ఓడించడం నీవల్ల కాదు బైడెన్:

## నేరుగా ఫోన్ చేసి చెప్పిన నాన్సీపెలోసీ

ఇంటర్నెట్‌డెస్క్: జులై 18. (తరణం బ్యూరో)అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ) పై సొంత పార్టీ నుంచే ముప్పేటలా ఒత్తిడి పెరిగిపోతోంది. డెమోక్రటిక్ పార్టీ సీనియర్ నేత, మాజీ హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ కూడా బైడెన్‌పై నేరుగా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అమెరికా పత్రికల్లో కథనాలు వెలువడుతున్నాయి.ఆమె నేరుగా బైడెన్‌కే ఫోన్ చేసి.. '2024లో నువ్వు ట్రంప్‌ను ఓడించలేవని ఎన్నికల సూచీలు వెల్లడిస్తున్నాయి' అని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతోపాటు 81 ఏళ్ల బైడెన్ కనుక అధ్యక్ష రేసులో కొనసాగితే.. నవంబర్ ఎన్నికల్లో ప్రతినిధుల సభలో కూడా డెమోక్రాట్ల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసినట్లు ఆంగ్ల పత్రిక సీఎన్ఎన్ కథనంలో పేర్కొంది. మరోవైపు బైడెన్ మాత్రం తాను చూసిన పోలింగ్ అంచనాలు మొత్తం తనకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నట్లు ఆ కథనంలో వెల్లడించారు. ఈక్రమంలో బైడెన్‌కు దీర్ఘకాలం సలహాదారుగా ఉన్న మైక్ డానిలోన్‌ను పెలోసీ ఫోన్ లైన్‌లోకి తీసుకొన్నారు. వీరు బైడెన్‌కు వ్యతిరేకంగా ఉన్న డేటాపై చర్చించారు. ఈసందర్భంగా అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని బైడెన్‌కు ఆమె సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బైడెన్ అభ్యర్థిత్వంపై ఒబామాతో కలిసి గత వారం పెలోసీ ప్రైవేటుగా పలువురి వద్ద ఆందోళన వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం మార్పుపై మాట్లాడిన పెద్ద నేతల్లో పెలోసీ నాలుగో వారు. సెనేట్ నేత చాక్ స్కూమర్ కూడా బైడెన్ వైదొలగాలని గత వారం డిమాండ్ చేసినట్లు కథనాలొచ్చాయి. కాలిఫోర్నియా డెమోక్రటిక్ ప్రతినిధి ఆడమ్ షిఫ్ కూడా బైడెన్ రేసు



నుంచి వెనక్కి తగ్గాలని కోరారు. ఈ ప్రకటనతో పార్టీ ప్రతినిధి తొలిసారిగా బహిరంగంగా పిలుపునిచ్చినట్లు అయింది. ''నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌ను బైడెన్ ఓడించగలరా అనేది నాకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. పోటీ నుంచి తప్పుకోవాలా.. వద్దా అనే నిర్ణయాన్ని ఆయన మాత్రమే తీసుకోగలరు'' అని షిఫ్ పేర్కొన్నారు. మరోవైపు జోబైడెన్‌కు కొవిడ్ సోకినట్లు తేలింది. దీంతో ప్రస్తుతం ఏకాంతంలో ఉన్నారు.

# బంగ్లాదేశ్ వర్సిటీల్లో ఘర్షణలు...

## భారతీయులకు ఎంబసీ అడ్వైజరీ

ఇంటర్నెట్ డెస్క్: జులై 18 (తరణం బ్యూరో)ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని సంస్కరించి.. ప్రతిభకు పట్టం కట్టాలని డిమాండు చేస్తూ బంగ్లాదేశ్ లోని విశ్వవిద్యాలయాల్లో గత కొన్ని రోజులుగా ఆందోళనలు జరుగుతున్నాయి.ఇవి కాస్తా హింసాత్మకంగా మారిన నేపథ్యంలో అక్కడి మన దేశ పౌరులకు భారత ఎంబసీ గురువారం అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణాలను తగ్గించుకోవాలని సూచించింది.''బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితుల నేపథ్యంలో భారత కమ్యూనిటీకి చెందిన పౌరులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. అనవసర ప్రయాణాలు చేయొద్దు. బయటకు వెళ్లాల్సిన పరిస్థితులను వీలైనంత తగ్గించుకోండి. అత్యవసర పరిస్థితులు ఎదురైతే సాయం కోసం వెంటనే హైకమిషన్, అసిస్టెంట్ కమిషన్స్‌ను సంప్రదించండి'' అని ఎంబసీ తమ అడ్వైజరీలో వెల్లడించింది. 24 గంటల ఎమర్జెన్సీ నంబర్లను కూడా విడుదల చేసింది.ప్రస్తుత కోటా విధానం ప్రకారం.. 1971లో బంగ్లాదేశ్ విముక్త పోరాటంలో అశువులు బాసిన వారి పిల్లలకు, మనవళ్లు, మనవరాళ్లకు 30శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 10శాతం స్థానిక పరిపాలన జిల్లాల వారికి, 10శాతం మహిళలకు, 5శాతం మైనారిటీ తెగల వారికి, 1శాతం దివ్యాంగులకు ఇస్తున్నారు. ఈ పద్ధతిని సంస్కరించి.. ప్రతిభ ఆధారంగా మొదటి, రెండో శ్రేణి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండు చేస్తూ బంగ్లాదేశ్‌లోని ప్రధాన నగరాలైన ఢాకా, రాజ్‌షాహీ, ఖుల్నా, చత్తోగ్రాంలలో పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. దీనికి ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు నాయకత్వం



వహిస్తున్నారు.ఇటీవల ఆందోళనకారులకు, వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అధికార అవామీ లీగ్ పార్టీ విద్యార్థి సంఘాల నేతలకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఆరుగురు మృతి చెందగా 100 మందికిపైగా గాయపడ్డారు. దీంతో పారామిలిటరీ బలగాలను రంగంలోకి దించి దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ముందు జాగ్రత్తగా కళాశాలలను, పాఠశాలలను, మదర్సాలను మూసివేశారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకూ తెరవొద్దని సూచించారు. మరోవైపు, గురువారం దేశవ్యాప్త బంద్‌కు ఆందోళనకారులు పిలుపునిచ్చారు

# అవినీతి గురించి జగన్ మాట్లాడటం వింతగా ఉంది:

## మంత్రి నారా లోకేశ్



అమరావతి: జులై 18. (తరణం బ్యూరో) హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అవినీతి గురించి జగన్ మాట్లాడటం వింతగా ఉందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు.రాష్ట్రంలో బాధితులనే నిందితులుగా చేసిన చీకటి రోజులు పోయి నెల దాటింది. కూటమి ప్రభుత్వం మిగిలిన ఆ అరాచకపు ఆనవాళ్లను కూడా కూకటివేళ్లతో పెకలించేస్తోంది. ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్ అసత్య ప్రచారాలతో అబద్ధపు పునాదులపై మళ్లీ నిలబడాలని చూస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా హత్యా రాజకీయాలంటూ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు.శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు ఇచ్చిన తీర్పే మొన్నటి ఎన్నికల ఫలితాలు అని ఇంకా అర్థం చేసుకోకపోతే ఎలా? నేరాలు చేసి మళ్లీ వాటిని వేరే వారిపై నెట్టడం అనే మీ కపట నాటకాలకు కాలం చెల్లింది. ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్నాం. ఏ ఘటననూ ఉపేక్షించం.. ఏ నిందితుడినీ వదిలేది లేదు. బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని ఇక్కడ కుట్రలు అమలు చేయాలంటే కుదరదు. మీ హెచ్చరికలకు భయపడే ప్రభుత్వం కాదు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా ప్రభుత్వమిది'' అని లోకేశ్ తెలిపారు.

# వర్షాలు కురవాలని యల్లమ్మ అమ్మవారికి భోనాలు



సిద్ధవటం జూలై 18(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కడప చెన్నై జాతీయ బాకరాపేట శివారులో వెలసిన శ్రీ యల్లమ్మ అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బోనాలు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సకాలంలో వర్షాలు కురవాలని పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని ఈ భోనాల కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా యల్లమ్మ అమ్మవారు విశేష పూజలు అందుకుంటున్నారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు నెత్తిన పెట్టుకుని బాకరాపేట పురవీధుల్లో నుంచి యల్లమ్మ గుడి వరకు గ్రామోత్సవం నిర్వహించి అనంతరం అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు.కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి పాల్గొని పూజలు చేశారు. సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్, ఉ ప సర్పంచి ప్రతినిధి నాగం నరసింహారెడ్డి,కెవి సుబ్బయ్య, రాంమోహన్ నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

# యల్లమ్మకు భోనాలు సమర్పించిన మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి

### యల్లమ్మకు భోనాలు సమర్పించిన మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి



సిద్ధవటం జూలై 18(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కడప చెన్నై జాతీయ బాకరాపేట శివారులో వెలసిన శ్రీ యల్లమ్మ అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి పాల్గొని అమ్మవారికి భోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తుల కొంగు బంగారం శ్రీ యల్లమ్మ తల్లి అని కొనియాడారు.ప్రతి ఏటా అమ్మవారికి భోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని అందులో భాగంగా గురువారం అమ్మవారికి భోనాలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారికి పూజలు చేశామని తెలిపారు.కార్యక్రమంలో రైతు మిత్ర ఏకుల రామచంద్రారెడ్డి భక్తులు పాల్గొన్నారు

# నిందితుడ్ని కఠినంగా శిక్షిస్తాం..

### మీడియా సమావేశంలో వెల్లడించిన డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి



నెల్లూరు జూలై 18(తరణం బ్యూరో )ఇంటర్ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన రౌడీ షీటర్ వినయ్ పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డితెలిపారు.గూడూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆయన మీడియాతోమాట్లాడుతూ..రెండో పట్టణంలోని ఓ ప్రవేటు కళాశాలలో చదువుతున్నవిద్యార్థినిని..ఒకటో పట్టణానికి చెందిన రౌడీషీటర్ వినయ్ కొంత కాలంగావేధిస్తున్నాడని,దీంతో వినయ్ ఆ విద్యార్ధినిని ఆటోలో ఎక్కించుకుని గాంధీనగర్ ప్రాంతంలోని నిర్జీవ ప్రదేశంలో అత్యాచారానికి ఒడిగట్టాడడని తెలిపారు.బాధితతల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, నిందితుడ్ని కఠినంగా శిక్షిస్తామని డి.ఎస్.పి వివరించారు.

# కూరగాయల సంతను నిర్వహించండి

### లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరికృష్ణ



లక్కిరెడ్డిపల్లి, జూలై 18 తరణం విలేఖరి మండలంలో మండల కేంద్రంలో వారంలో ఒక రోజు కూరగాయల మార్కెట్ సంతను నిర్వహించాలని రాయచోటి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతపురం హరికృష్ణ కోరారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉన్న కానీ చైర్మన్ ఉన్నా కానీ లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ సంత నిర్వహించకపోవడం శోచనీయమని రాయచోటి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతపురం హరికృష్ణ ప్రశ్నించారు. లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు రైతులు పండించిన పంటలను కూరగాయలను అమ్ముకొనుటకు వీలుగా ఉంటుంది దాని ద్వారా రైతన్నకు మేలు జరుగుతుందిఅలాగే ప్రజలు కూరగాయల కొరకు రాయచోటి వెళ్లి కనుగోలు చేస్తున్నారు మండలం లో 12 గ్రామపంచాయతీలు ఉన్నా కానీ అన్ని గ్రామ పంచాయతీలోని ప్రజలు రాయచోటికి వెళ్ళుటకు చాలా దూరంగా ఉన్నది అలాగే రైతుల పండించిన పంటను అమ్ముకొనుటకు కూడా కష్టాంతరమవుతున్నది పంచాయతీ కార్యాలయం వారు సంత గేటును నిర్వహించి తద్వారా గ్రామపంచాయతీని పెంపొందించుకోవచ్చు అని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ రాయచోటి నియోజకవర్గం అధ్యక్షుడు హరికృష్ణ సూచించారు ఈ కార్యక్రమంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల ప్రజలు రైతులు పాల్గొన్నారు

# ప్రతి కుటుంబం ఒక్క చెట్టు ను పెంచాలి.

### పచ్చదనం చల్లదనం కార్యక్రమం లో మొక్కలు నాటుతు ఎమ్మెల్యే షాజహాన్ పిలుపు.



మదనపల్లి జులై 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పట్టణం లో పచ్చ ధనం పెంపొందించడం లో భాగంగా ప్రతి కుటుంబం ఒక్క మొక్క ను నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక ఎస్బిఐ కాలనీ ఎక్స్టెన్షన్ ఏరియా గజ్జల కుంటలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఏర్పాటు చేసిన పచ్చదనం చల్లదనం కార్యక్రమం లో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరు కావడం జరిగింది. ఇందులో భాగంగా మొక్కలు నాటి, మట్టి వేసి వాటికి నీరు పోసి పర్యావరణ పరిరక్షణలో మొక్కలు నాటి పచ్చదాన పెంపొందించే కార్య క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. గతం లో మదనపల్లి పట్టణం పచ్చదనం తో చల్ల ధనంగా వుండేద ని నేడు చెట్ల ను విచక్షణ రహితంగా నరికి వేయడం తో పచ్చదనం తగ్గి ఉష్ణోగ్రతలు గణ నీయంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలు గ్రహించి పచ్చదనం పెంపొందించే విధంగా మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని సూచించారు. చెట్లు అధికంగా ఉండడంవల్ల ప్రాణవాయువు పుష్కలంగా అందడంతో పాటు శబ్ద కాలుష్యం తగ్గి ఆహ్లాదకరమైన వాతా వరణం ఏర్పడు తుందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, భాస్కర్, శ్రీరాములు, గౌస్ ఆజాం, మల్లికార్జున నాయుడు, ఇంతియాజ్, వేమయ్య,స్థానిక ప్రజలు,మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోటార్ వెహికల్ యాక్ట్ పై ప్రజలకు అవగాహన ర్యాలీ..

### ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెంట్ ధరించండి ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ సుల్తాన్ బేగం



నెల్లూరు జూలై 18(తరణం బ్యూరో )మోటారు వెహికల్ యాక్ట్ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతో న్యాయశాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి షమ్మి పర్వీన్ సుల్తానా బేగం తెలిపారు.గూడూరు పట్టణంలో న్యాయశాఖ అద్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ చేపట్టారు.ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్వినియోగించాలని, హెల్మెట్ వినియోగించడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరిస్తూగూడూరు పట్టణంలో న్యాయశాఖ అద్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ముందుగా రెండోపట్టణ పరిధిలో ఉన్న కోర్టు భవన సముదాయంవద్ద హెల్మెట్ ధరించాలి.. అనే నినాదాలు చేస్తూఅవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ కోర్టు నుండి పాతబస్టాండు వరకు కొనసాగింది. ఈసందర్భంగా ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ..1914లో మోటారు వెహికల్ యాక్ట్ అందుబాటులోకి వచ్చిందని,ఆనాటి నుండిఅనేక సవరణలు జరిగాయని తెలిపారు. ప్రదానంగా రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునిప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని ఆమె వివరించారు. ఇంకా మరికొందరు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు లోకనాధం, సులోచన రాణి, న్యాయవాదులు, డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి,రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థినులు ముగ్గురు ఆత్మ హత్యా యత్నం.

### విద్యార్థినులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా.

### విధులకు సక్రమంగా హాజరు కానీ వైద్యులపై ఆగ్రహం.



మదనపల్లి జులై 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లె కస్తూరిబా గురుకుల పాఠశాల కు చెందిన ముగ్గురు విద్యార్థిను లు ఆత్మ హత్యాయత్నం చేశారు. ముదివేడు సమీపంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థినులు జ్వరం మాత్రలు మింగి గురువారం ఉదయం ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన పై పోలీసులు కధనం మేరకు తంబళ్లపల్లె నియోజక వర్గం, కురబలకోట మండలం, ముదివేడు క్రాస్ నందు ఉండే కస్తూరిబా గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న విద్యార్థినులకు లకు ఏ కష్టం వచ్చిందో ఏమో ముగ్గురు విద్యార్థినులు మాత్రలు మింగి ఆత్మ హత్యా యత్నానికి పాల్పడటంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి బాధితులను వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకొన్న మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్ళి బాధిత విద్యార్థినులను పరామర్శించారు. అలాగె వారి తో మాట్లాడి వారి సమస్య ల పైన ఆరాతిశారు. అంతే కాకుండా విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో మాట్లాడారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. కాగా విధులకు సక్రమంగా హాజరు కానీ, సమయ పాలన పాటించని వైద్యులు వైఖరి పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్లో లీవ్ లెటర్ లేని వారిపై చర్యలు తీసు కోవాలని అక్కడే ఉన్న ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమం లో నాయకులు వేమయ్య, బాలు స్వామి, యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, వి నాయుడు, శ్రీనివాసులు నాయుడు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

19.07_Thur-Tharanam 1-8.qxd 7/18/2024 6:57 PM Page 3



# రాజంపేట ఎంపీ పీవి. మిధున్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

### మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్.



మదనపల్లి జులై 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పుంగనూరు నియోజక వర్గ కేంద్రం పుంగనూరు లో రాజంపేట ఎంపీ పీవి. మిధున్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్ అన్నారు. గురువారం పుంగనూరు సంఘటనపై అయన స్పందిస్తూ వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ మాజీ ఎంపీ ఎన్. రెడ్డెప్ప ను పరామర్శించ డానికి తన సొంత నియోజక వర్గమైన పుంగనూరు కు వచ్చిన ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి పైన రాళ్ళ తో దాడి చేయడం, వారి వాహనాలను ధ్వంసం చేయడం బాధ కరమైన విషయం అన్నారు. తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారక నాద్ రెడ్డి ని కూడ నిర్బంధించడం దాడులు చేయడం తెలుగు రాష్ట్ర ప్రజల సంస్కృతి కాదన్నారు. ఇలాంటి సంస్కృతికి రాజకీయాల కు అతీతంగా స్వస్తి పలకాలని పిలుపు నిచ్చారు. ఇదే పద్దతి కొనసాగితే భవిష్యత్తు లో మరిన్ని ఇబ్బందులు పడాల్సి ఉంటుందని, అంతే కాకుండా ఫ్యాక్షన్ వాతావరణం నెలకొని ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని, తదనంతరం ప్రజలంతా కలిసి ఐక్యంగా సోదరభావంతో అభివృద్ధికి ప్రధాన్యత ఇస్తూ ముందుకు సాగాలన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దాడులకు ముగింపు పలికి స్నేహ పూర్వక ఆరోగ్య కరమైన వాతావరణం నెలకొల్పి అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి కి పెద్ద పీట వేయడం తో పాటు ప్రజల తో కలిసి ముందుకు సాగుదామన్నారు.

# ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు




సిద్ధవటం జూలై 18(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండల కేంద్రమైన సిద్దవటం నందు గురువారం మండల లీగల్ కమిటీ సర్వీస్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడపాలని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల ఎస్సై మధుసూదన్ రావు, ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి విలియం రాజు, జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీరాములు సీనియర్ న్యాయవాది భవనాసి రామదాసు కోర్టు సిబ్బంది,స్థానిక పోలీసులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాల నడపాలని దానివల్ల ప్రమాదాలు అరికట్టవచ్చని విద్యార్థినీ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు ద్విచక్ర వాహనదారులు లైసెన్సు తప్పనిసరిగా పెట్టుకోవాలని ఆయన సూచించారు స్కూల్ హెడ్మాస్టర్ శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా మీ గ్రామాలలో వాహనదారులకు హెల్మెట్ లేని ప్రయాణించకూడదని తెలిపే బాధ్యత మీ మీద ఉందని ఆయన సూచించారు హెల్మెట్ వాడడం వల్ల మనందరికీ చాలా ఉపయోగమని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన అన్నారు

# ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

### ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఏఐటీయూసీ.



మదనపల్లి జులై 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపిపిటిడి ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. గురువారం గురువారం రాయచోటి లో ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి కోరుతూ రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖా మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాంజనేయులు, సాంబశివ లు మాట్లాడుతూ ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా ఏపిఎస్ ఆర్టీసీ ద్వారానే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని కోరారు. థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ లో చేర్చాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆర్టీసీ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించాలని కోరారు. ప్రభుత్వ మరియు పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిపిటిడి ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గజపతి, అన్నమయ్య జిల్లా కార్యదర్శి గౌరీ శంకర్, ఉపాధ్యక్షుడు సోము శేఖర్, కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సలీం భాష లు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ.



కమలాపురం/వేంపల్లి. జూలై 18(తరణం విలేఖరి).జిల్లా పరిషత్ గర్ల్స్ ప్లస్ 2 వేంపల్లి లో ఇంటర్ చదువుతున్న (జూనియర్ ఇంటర్ మరియు సీనియర్ ఇంటర్ )55 విద్యార్థినులకు తెలుగు అధ్యాపకుడు చెరుకూరు శ్రీనివాసులు ఆర్థిక సహకారంతో మెటీరియల్ ఆయన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు కాలేజీకి హాజరు కావాలని, ఎప్పటి పాఠాలను అప్పుడే చదువుకుని ముందుకు వెళ్లాలని, సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. త్వరలో హై స్కూల్ ప్లస్ లో చదువుకునే విద్యార్థులందరికీ ఉచిత టెక్స్ట్ బుక్స్, ఉచిత నోటు పుస్తకాలు, ఉచిత బ్యాగ్స్ కూడా త్వరలోనే ఇవ్వనున్నట్లు వారు తెలిపారు... ఈ కార్యక్రమంలో పిజిటి ఉపాధ్యాయులు వెంకట్, గుర్నాథ్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, రమేషు, శ్రీమతి రెడ్డి సాయి, శ్రీమతి రాధా తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతర కు ఎమ్మెల్యే శ్రీధర్, ముక్కా వరలక్ష్మి



పుల్లంపేట జూలై 18 (తరణం విలేఖరి) పుల్లంపేట మండలం పుత్తనవారి పల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భీమిశెట్టి నారాయణ, సర్పంచ్ జంధ్యం సుభాషిణి, లక్ష్మయ్య కోరిక మీద ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ , రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ గంగమ్మ జాతరలో పాల్గొని గంగమ్మ తల్లికి కి మొక్కుబడులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలతో వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ గంగమ్మ తల్లి దీవెనలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, జంధ్యం సుబ్రహ్మణ్యం, నరేష్, నేలపాటి రామచంద్రయ్య నాయుడు, చుండు ఈశ్వరచంద్ర ప్రకాష్, కేసీనేని నారాయణ నాయుడు, పోలూరు కృష్ణమూర్తి, దేవరకొండ నరసింహులు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, రంగారెడ్డి, సురేంద్ర రెడ్డి,పోలు ప్రేమ కుమార్, నర్సాపురం శివాజీ, కుప్పాల మల్లికార్జున, కొండేటి చెంగయ్య, కాకర్ల ప్రభాకర్, నాగరాజ యాదవ్ తెలుగుదేశం, జనసేన, బి.జె.పి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# గుంతలమయమైన కడప బైపాస్ రోడ్

### - ఇబ్బందుల్లో వాహనదారులు



ముద్దనూరు జూలై18( తరణం విలేకరి) ముద్దనూరు కడప బైపాస్ రోడ్ డీజల్ బంకు సమీపంలో లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారి వాహనదారుల ప్రమాదాలకు దారితీస్తున్నాయి. వాహనదారులు ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయంలో ప్రయాణించాలంటే అరచేతి లో ప్రాణాలు పెట్టుకోవసిందే, వర్షాకాలంలో అయితే రోడ్ పైన వర్షపు నీరు చేరి రోడ్డు కు, గుంతకు తేడా కనిపించకపోవడంతో రాత్రి సమయాలలో వాహనదారులు గుంత లలో పడి ప్రమాదాలకు గురి అవుతున్నారు, కడప, అనంతపురం బైపాస్ రోడ్ కావడంతో వాహనదారులసంఖ్య విపరీతంగా ఉంటుంది, ఫ్యామిలీతో వెళుతున్న ఒక ద్విచక్ర వాహనం గుంతలో పడడంతో మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి, వెనుక నుండి లారీ వస్తుండగా లారీ డ్రైవర్ బ్రేక్ వేయ దంతో ప్రమాదం తప్పింది. సంబంధిత అధికారులు ఆరోడ్డులో ఉన్న గుంత లను పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటి కైనా అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

# పాము కాటుకు చిన్నారి మృతి.



సిద్ధవటం జూలై 18(తరణం విలేఖరి) సిద్దవటం మండలంలోని మాచుపల్లి గ్రామానికి చెందిన కందుల భాను శ్రీ (7) పాము కాటుకు మృతి చెందినట్లు చిన్నారి తల్లి లక్ష్మీదేవి తెలిపారు. ఆమె మాట్లాడుతూ తన కుమార్తె భాను శ్రీ చెల్లితో కలిసి బుధవారం సాయంత్రం ఇంటి పక్కన ఆడుకుంటున్నారన్నారు. ఇటుకపెల్లను కదిలించడంతో కింద ఉన్న పాము కాటు వేసిందన్నారు. అమ్మతో చెబితే కొడుతుందని చెప్పవద్దని చెల్లికి చెప్పి తలనొప్పి ఉందంటూ కింద పడిపోయిందన్నారు. తన అక్క కింద పడిపోయిందని తనకు వచ్చి చెప్పిందన్నారు. వెంటనే తన కుమార్తెను కడప ప్రైమ్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించామన్నారు. ఈ మేరకు చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. తన భర్త శ్రీనివాసులు రెడ్డి జీవనోపాధి నిమిత్తం కువైట్ లో ఉన్నాడని ఆమె వివరించారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో త్రాగు నీటికి మోటారు ఏర్పాటు



బ్రహ్మంగారి మఠం, జూలై 18(తరణం విలేఖరి) : మండలంలోని మల్లెపల్లె పంచాయతీ లింగాలదిన్నె పల్లె లక్ష్మీ నరసింహ కాలనీలో గతంలో త్రాగునీటి మోటారు పాతది కావడంతో మధ్య మధ్యలో రిపేరు వస్తు గ్రామంలోని ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందికి గురవుతున్నారని స్థానిక మల్లెపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ చిలమల లక్ష్మీదేవికి మరియు టీడీపీ నేత చిలమల నారాయణ దృష్టికి గ్రామ ప్రజలు త్రాగునీటి సమస్యను తీసుకొని వెళ్లడంతో వెంటనే సర్పంచ్ చిలమల లక్ష్మీదేవి, టీడీపీ నేత చిలమల నారాయణ వెంటనే త్రాగునీటి సమస్యపై మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్లగా స్పందించిన శాసనసభ్యులు వెంటనే పాత మోటారు స్థానంలో కొత్త మోటారు ఏర్పాటు చేయాలని సర్పంచ్ చిలమల లక్ష్మీదేవికి చెప్పడంతో గురువారము పాత మోటార్ ను తొలగించి కొత్త మోటార్ ను ఏర్పాటు చేసినట్లు మల్లెపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ చిలమల లక్ష్మీదేవి, టీడీపీ నేత చిలమల నారాయణ పాత్రికేయులకు తెలియజేశారు. గ్రామంలో త్రాగునీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కావడంతో మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# ఎక్స్ప్రెస్ రైలుకు ప్రమాదం పట్టాలు తప్పిన భోగీలు

**ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది.**



జూలై 18 (తరణం ప్రతినిధి)గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ ప్రయాణికుడు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది.ఈ రైలు బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూప లోని ఝులాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ఈ ఘటనలో ఓ ప్రయాణికుడు మృతిచెందగా.. దాదాపు 20 మంది గాయపడినట్లు స్థానిక మీడియా కథనాల సమాచారం. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

# యువత క్రీడల్లోనూ రాణించాలి

**టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట. జూలై. 18 (తరణం ప్రతినిధి) విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు ఫస్ట్ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించిన సందర్భంగా గురువారం జగన్ మోహన్ రాజు అతిథి గృహం లో క్రీడాకారులకు బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్, ఐడెంటిటీ కార్డులు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాజంపేట క్రీడాకారులు ఆత్మ రక్షణ విద్యలో అత్యున్నత స్థాయికి చేరుకోవడం అభినందనీయమని అన్నారు. నేటి సమాజంలో మార్షల్ ఆర్ట్స్ వంటి ఆత్మ రక్షణ విద్య ప్రతి ఒక్కరికి అవసరమని పేర్కొన్నారు. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ప్రపంచం గర్వించదగ్గ దేశ పౌరులుగా నిలబడగలుగుతారని తెలియజేశారు. అకాడమీ గ్రాండ్ మాస్టర్ సునీల్ మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీన తిరుపతిలో జరిగిన బ్లాక్ బెల్ట్ పరీక్షలలో కె.గంగారామ్, సి.చరణ్ కుమార్ లు ప్రతిభ చూపి బ్లాక్ బెల్ట్ సాధించారని తెలిపారు. అనంతరం అకాడమీ ఆధ్వర్యంలో జగన్మోహన్ రాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డిఆర్ఎల్ మణి, మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, మాజీ మండలాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఒంటిమిట్ట మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ, సిద్ధవటం మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, సుధాకర్ రాజు, ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, మాస్టర్లు టి.చంద్రశేఖర్, కె.గంగారామ్, సి.చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీనీ కల్పించాలి

**- కేంద్ర సహాయ మంత్రి “భూపతి రాజు శ్రీనివాస వర్మ” ను కోరిన ఎన్ ఎ ఆర్ ఎ**

**-ఎన్ ఎ ఆర్ ఎ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు**





అమరావతి జూలై 18 (తరణం ప్రతినిధి)ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం స్వచ్ఛందంగా ప్రజాసేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు జరిగేలా చూడాలని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో జర్నలిస్టులు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ కి వినతి పత్రం అందజేసారు..వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీనీ కల్పించడానికి కృషి చేస్తానని ఈ సంద్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ జర్నలిస్ట్ నాయకులకు హామీ ఇచ్చారు...ఈ సందర్భంగా డాక్టర్ బండి సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే రిపోర్టర్లతో పాటు స్ట్రింగర్లుగా, కాంట్రిబ్యూటర్లుగా పనిచేస్తున్న వారికి ఒకటి, రెండు సంస్థల లో నామమాత్రపు గౌరవ వేతనం వస్తుంది. చాలా సంస్థలలో అది కూడా అందని పరిస్థితి నెలకొంది. జీతభత్యాలు లేకుండా సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులు పిల్లల పాఠశాలల ఫీజులు చెల్లించే స్థితిలో లేరు. జర్నలిస్టుల దుర్భర పరిస్థితులు పూర్తిగా తెలిసిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పిల్లల ఉచిత విద్య అమలయ్యేలా పెద్ద మనసుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు అయ్యేలా సర్క్యులర్ను జారీ చేసేలా విద్యాశాఖను కు ఆదేశాలు ఇప్పించవలసిందిగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మని కోరినట్లు తెలియజేశారు.. మానవతా దృక్పథంతో 50 శాతం రాయితీని ఇప్పించి జర్నలిస్టుల పిల్లలకు మంచి జరిగేలా చూస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ కు డాక్టర్ సురేంద్ర బాబు కృతజ్ఞతలు తెలియచేశారు...కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ని కలిసిన వారిలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు, ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ మానస, నిమ్మగడ్డ శ్రీధర్, సలవాది రాజేష్, శేషు, వర్ధినీడి చలపతిరావు, వర్ధినేడి రమేష్, దూసనపూడి శ్రీనివాసరావు, సాంబ, నరేష్, గోపి పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు అరికట్టి రక్షణ కల్పించాలి

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత కి వినతి పత్రం**

**-నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఏ.ఆర్.ఏ) నాయకులు**

**ఏ- నిజాన్ని నిర్భయంగా రాస్తూ సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ, అవినీతిని ఎండగడుతున్న “న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ భాసూరు సాయి” పై శ్రీకాకుళం లో జరిగిన దాడిని హోమ్ మినిస్టర్ అనిత దృష్టికి తీసుకువెళ్లిన “నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్” ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు...**



అమరావతి, జూలై 18 (తరణం ప్రతినిధి)జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ జర్నలిస్టుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక జర్నలిస్టు అసోసియేషన్.. అతి తక్కువ కాలంలో భారత దేశంలోనే ఎక్కువ సభ్యులను కలిగిన అసోసియేషన్ గా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ గుర్తింపు పొందింది. జర్నలిస్టుల సంక్షేమానికి ఎన్నో రకాల పోరాటాలు చేసినా కూడా జర్నలిస్టుల బ్రతుకుల్లో ఎలాంటి మార్పు లేకపోవడం తో జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయింది.. జర్నలిస్టుల సంక్షేమానికి “జర్నలిస్టుల కార్పొరేషన్” ను ఏర్పాటు చేస్తేనే ఫలితం ఉంటుందన్న ఉద్దేశంతో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీల నాయకులను కలిసి జర్నలిస్ట్ కార్పొరేషన్ , జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చట్టాలు అమలు చేసే వరకు నిరంతరం పోరాటానికి సిద్ధమయింది.. ఈ నేపథ్యంలోనే జర్నలిస్ట్ సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని 28 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నేషనల్ ప్రెసిడెంట్ సురేంద్ర బాబు ఆధ్వర్యంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఏ.ఆర్.ఏ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ను కలసి జర్నలిస్టులపై దాడులు అరికట్టి రక్షణ కల్పించాలని, జర్నలిస్టుపై దాడులకు నివారణకు కఠిన చట్టాలు అమలు చేయాలని వినతి పత్రాన్ని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు అందజేశారు.నిజాన్ని నిర్భయంగా రాస్తూ సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ, అవినీతిని ఎండగడుతున్న న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ భాసూరు సాయి పై శ్రీకాకుళం లో సవాలాపురపు తేజశ్రీ వర్గం చేసిన దాడిని “నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్” ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు హోమ్ మినిస్టర్ అనిత దృష్టికి తీసుకువెళ్లారు.. భాసూరు సాయి కి రక్షణ కల్పించి తప్పుడు కేసులు ఎత్తివేయాలని హోం మినిస్టర్ వంగలపూడి అనిత కు వినతిపత్రం అందజేశారు.. దీనిపై వెంటనే స్పందించిన హోం మినిస్టర్ అనిత రాష్ట్ర డిజిపి కి సిఫార్సు చేశారు..ఈ సందర్భంగా రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై మీరు చేసే అవిశ్రాంత పోరాటానికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎన్.ఎ.ఆర్.ఎ నాయకులకు తెలియచేసారు. జర్నలిస్టులపై దాడులు నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలియజేశారు.. అనంతరం నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టం బండి సురేంద్రబాబు మాట్లాడుతూ శ్రీకాకుళంలో ఎడిటర్ భాసూరు సాయి పై జరిగిన సంఘటనలు చాలా దురదృష్టకరమని, విధి నిర్వహణలో భాగంగా నిజాలను నిర్భయంగా ప్రజల ముందు ఉంచిన న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ భాసూరు సాయి పై దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది పత్రికా స్వేచ్ఛ పై ప్రత్యక్ష దాడిగా “నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్” భావిస్తుందని ప్రెసిడెంట్ డాక్టర్ సురేంద్ర బాబు తెలిపారు. జర్నలిస్టులు అంటే కుల, మత, ప్రాంత పార్టీ బేధాలు లేకుండా ప్రతి ఒక్క వార్త ను కవరేజ్ చేస్తారు. అలా చెయ్యటమే తప్పు అంటూ విలేకరుల పైన దాడి చెయ్యటం జర్నలిస్టులకు కల్పించిన హక్కులను హరించే ప్రయత్నం చేయడమేనని, వెంటనే ఈ ఘటనపై విచారణకు ఆదేశించి దీని వెనుక ఎంతటి వారున్నా చట్టపరమయిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని “నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్” ప్రెసిడెంట్ సురేంద్ర బాబు డిమాండ్ చేశారు. ఈ సంఘటనను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకు వెళ్లానని సురేంద్రబాబు తెలియజేశారు..హోమ్ మినిస్టర్ వెంటనే స్పందించి జర్నలిస్టులకు రక్షణ కల్పించి అన్ని రకాల అండగా ఉంటానని తెలియజేసినందుకు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ తరపున డాక్టర్ సురేంద్రబాబు హోమ్ మినిస్టర్ అనితకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్ యు బి వెంటనే నిర్మించాలి



రాజంపేట. జూలై 18 (తరణం ప్రతినిధి) రైల్వే అండర్ బ్రిడ్జి వెంటనే నిర్మించి ప్రజల కష్టాలకు స్వస్తి పలకాలని రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యు బి )సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. గురువారం వారు అండర్ బ్రిడ్జిని సందర్శించి ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా అండర్ బ్రిడ్జి సాధన సమితి నాయకులు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ కు ఆవల ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, ఉన్నత పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని., రైల్వే అండర్ బ్రిడ్జి లేకపోవడం వలన ప్రతిరోజు వందలాది మంది విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అండర్ బ్రిడ్జి లేకపోవడం వలన ఆ మార్గంలో జన సంచారం తగ్గిపోవడంతో చిన్న చిన్న వ్యాపారులు దుకాణాలు మూసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వేలాది మంది ప్రజల సౌకర్యార్థం అండర్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, బీజేపీ నాయకులు నాగోతు రమేష్ నాయుడు, 13వ వార్డు కౌన్సిలర్ గుణకల చిన్న, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, చంద్రశేఖర్ రాజు, హుస్సేన్, మహ్మద్ బాషా, గునకల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం





(తెలంగాణ) జూలై 18 (తరణం బ్యూరో)వికారాబాద్ జిల్లా కోర్ కమిటీ సమావేశంలో , ఈ రోజు తేది 17 జూలై 2024 శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వికారాబాద్ జిల్లా యందు తెలంప్గాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు వికారాబాద్ జిల్లా ఎన్నికలు అధికారి బ్రహ్మశ్రీ. వైద్య ప్రభాకర్ శర్మ గారు మరియు సహాయ ఎన్నికల అధికార్లు శ్రీ భోగేశ్ మరియు శ్రీ లక్ష్మీనారాయణ గార్ల ఆధ్వర్యంలో జిల్లా కోర్ కమిటీ సభ్యుల సమక్షంలో వికారాబాద్, పరిగి, తాండూర్, కోడంగల్, నియోజకవర్గంలోని అధ్యక్ష , కార్యదర్శులు, జిల్లా యొక్క రాష్ట్ర సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటిస్తూ నూతన సభ్యుల ద్వారా ప్రమాణ స్వీకారం చేయించి %దీూూ% అనుబంధ ధృవీకరణ పత్రంతో పాటు క్రింద తెలిపిన సభ్యులకు హెూదాతో పాటు ధృవీకరణ పత్రాలను, తాజా మాజి జిల్లా అధ్యక్షులు,శ్రీ కళ్యాణ్ రావు, తాజా మాజి ప్రధాన కార్యదర్శి శ్రీ జీవన్గి శ్రీ రాఘవేంద్ర రావు, తాజా మాజి కోశాధికారి శ్రీ లక్ష్మీనారాయణ గారి సమక్షంలో నూతన కమిటీకి పూర్తి భాధ్యతలు అందజేయడం జరిగినది . జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు బీ1) గౌరవ అధ్యక్షులు : మంగళిగి రాఘవేంద్రరావు తాండూర్ 2) జిల్లా అధ్యక్షులు : కరణం అరవింద రావు పరిగి ( తాజా మాజి ఎంపీపీ కుల్కచెర్ల )3) ప్రధాన కార్యదర్శి : కరణం దత్తాత్రేయ రావు కోడంగల్ 4) కోశాధికారి : కరణం అనంతపద్మనాభ రావు వికారాబాద్ గార్లు ఉపాధ్యక్షులు : 1)శ్రీ వేంకటేశ్వరరావు వికారాబాద్, 2) అభిరామ్ సిద్ధాంతి పరిగి, 3) రావులపల్లి మాణిక్య రావు తాండూర్, 4)దువ్వూరు ప్రహ్లాద చారి కోడంగల్ గార్లు,సహాయ కార్యదర్శులు: 1)వామన్ రావు తాండూరు, 2)రవిబాబు కొడంగల్, 3)మంచనపల్లి శంకర్ రావు పరిగి, 4)సేతు రామాచారి వికారాబాద్ గార్లు ,కోర్ కమిటీలో హాజరైన సభ్యులు : శ్రీ సుభాష్ శర్మ శ్రీ నాగ ఫణి శర్మ, %ఎ% దత్తాత్రేయ రావు,శ్రీ గురు దీక్షిత్, శ్రీ గురురాజ్ జోషి, శ్రీ కృష్ణ రావు కానగడ్డ, శ్రీ ప్రభాకర్ రావు, శ్రీ అశోక్ చంద్ర గౌతం, శ్రీ మనోజ్ కులకర్ణి, శ్రీ సుదీంద్ర ,శ్రీ పురందర చారి, శ్రీ %ణతీ% సంతోష్, శ్రీ శ్రీకర్ , శ్రీ వాసుదేవ రావు, శ్రీ జయతీర్థ్, మరియు ఇతర సోదర సభ్యులు.వైద్య ప్రభాకర శర్మ ఎన్నికల కమిటీ చైర్మన్ , శ్రీ భోగేశ్వర్ మరియు , శ్రీ లక్ష్మీ నారాయణ సహాయ ఎన్నికల అధికార్లు.

# పండుగ సాయన్న 133వ జయంతి సందర్భంగా హన్వాడ లో విగ్రహావిష్కరణ







పెత్తందారులకు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బందూక్ ఎత్తి బహుజనుల పక్షాన పోరాటం చేసిన నల్లమల ఉద్యమ వీరుడు, భూస్వాముల ఆటకట్టించి పేదల ఆకలి తీర్చిన మనసున్న రారాజు.. పోరాటాల తెలంగాణకు ఆద్యుడు..తెలంగాణ రాబిన్ హుడ్..దక్షిణ భారత దేశంలో రెండు కోట్ల పైచిలుకు జనాభా కలిగిన ముదిరాజ్ ల ముద్దు బిడ్డ..పండుగ సాయన్నపండగ సాయన్న జయంతి ఆ మహావీరుడు కి ఘన నివాళులు..ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, శ్రీహరి, నిలం మధు ముదిరాజ్శేరిలింగంపల్లి, జూలై 18 (తరణం ప్రతినిధి):హన్వాడ నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో పండగ సాయన్న చౌరస్తాలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహా విష్కరణ కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి ఈ సందర్భంగా మాట్లాడుతూ..పేద ప్రజలు ఆకలితో అలమటించకూ దదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లె సాయన్న కు పండగ సాయన్న పేరు వచ్చిందన్నారు. ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహనీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనాలకు అండగా నిలి చాడని గుర్తు చేశారు. అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భ విష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, ఇబ్రహీంబాద్ గ్రామ ముదిరాజ్ సంఘ నాయకులు సందుల కిష్టయ్య, పాలమూరు వెంకటయ్య, పాలమూరు యాదయ్య, కె వెంకట రాములు, బి యాదయ్య, కే పుల్లయ్య, సీ వెంకటయ్య, వి అంజయ్య, వి యాదయ్య, స్వామి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోంది

## రైతులకు ఆగస్టు 15 లోపు రెండు లక్షలు రుణమాఫీ..కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, జూలై 18 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న సీఎం ఏ.రేవంత్ రెడ్డికి ప్రజల తరపున సీఎం చిత్రపటానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, నియోజకవర్గ, డివిజన్ అధ్యక్షులు, నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ కార్యకర్తలతో కలిసి గురువారం నల్లగండ్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పదేళ్లు అధికారంలో ఉండి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారని, ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పిన ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిసిన ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం ఆనాడు సోనియ గాంధీ తెలంగాణ ను ఇచ్చారని, పార్టీకి నష్టమని తెలిసి కూడా ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. ఈనాడు రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యతగా సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం ప్రతి అడుగు ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగుతుందని అన్నారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా ఉండాలనేదే సీఎం నినాదం అని గురువారం సాయంత్రం 4గంటలకు నుండి లక్ష వరకు ఉన్న రైతురుణాలు రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తుందని అన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోంది. ఏడు వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళతాయని, నెలాఖరు లోగా లక్షన్నర వరకు ఉన్న రైతులకు రుణాలు మాఫీ చేస్తుందని, ఆగస్టు లో రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తుందని, ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, యువజన, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సెల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల నివాసంలో షిరిడి సాయిబాబా మూలాధారణ చేసిన భక్తులు





పఠాన్ చేరు, జూలై 18 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ అమీన్ పూర్ లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో శ్రీ షిరిడి సాయిబాబా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా మాలాధారణ చేసిన భక్తులు, చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా, భజన కార్యక్రమాలు నిర్వహించారు. 21 రోజులపాటు భక్తిశ్రద్ధలతో సాయిబాబా దీక్ష నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తుమ్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారుడు రుశ్వంత్ రెడ్డి దంపతులు, భక్తులు, నాయకులు, పుర ప్రముఖులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం, డిప్యూటీ సీఎం, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన..జెర్రిపాటి జైపాల్



శేరిలింగంపల్లి, జూలై 18 (తరణం ప్రతినిధి):హైదరాబాద్ మసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పోరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జెరిపాటి జైపాల్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నాయకుడు జేరిపాటి జైపాల్ వెనుకబడిన తరగతులకు న్యాయం చేయగలిగే వ్యక్తి అని, జెరిపాటి జైపాల్ కు బడుగు, బలహీన వర్గాల తరుపున బలహీన వర్గాల మంత్రిగా మా సహకారం ఉంటుందని, జైపాల్ బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంనగర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట




ఖానాపూర్ జులై 18(తరణం బ్యూరో ) ఖానాపూర్ పట్టణంలోని శ్రీరాంనగర్ అంగన్వాడి సెంటర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది చదివిడు పిల్లలని స్థానికంగా ఉన్న అంగన్వాడిసెంటర్ ల కి పంపించాలని ర్యాలీలో కొరారు స్థానిక కౌన్సిలర్ నాయిని స్రవంతి సంతోష్ తో పాటు అంగన్వాడి టీచర్లు గంధ్యాల చంద్రాణి చంద్రకళ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మురళిలు పాల్గొన్నారు సెంటర్లో ప్రభుత్వం అన్ని విధాలుగా పౌష్టికాహారం అందిస్తుందని అంగన్వాడి స్కూల్ కి తల్లిదండ్రులు తమ పిల్లలని పంపించాలని దీంతో పిల్లలకు అంగన్వాడి తో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడానికి అలవాటు పడతారని ప్రభుత్వం అన్ని ఉచితంగా ఇస్తున్న వాటిని వినియోగించుకోవాలని అంగన్వాడి టీచర్లు చంద్రాణి చంద్రకళను కోరారు

19.07_Thur-Tharanam 1-8.qxd 7/18/2024 6:57 PM Page 6



# రుణమాఫీ పై పెంబి మండల గిరిజన గ్రామాల్లో సంబరాలు



ఖానాపూర్ (పెంబీ)18(తరణం బ్యూరో )ఆగస్టులోపే 3 విడతల్లో రుణమాఫీ పూర్తి చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి ప్రకటించటం సహసోపిత నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు అన్నారు. రుణమాఫీ నేపథ్యంలో ఖానాపూర్ నియోజకవర్గం లోని పెంబి మండలంలోని చింతగూడ గ్రామంలో ఆదివాసి డోలు వాయిద్యాలతో ఎడ్లబండ్లపై ఊరేగింపు నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈనెల 18న తొలి విడతగా రూ. లక్ష వరకు ఉన్న రైతు రుణాలకు నిధుల విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారని అన్నారు. వెంకం పోచంపాడ్ లోను సంబరాలు జరిగాయి ఆగస్టులో రూ. 2లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని సీఎం ప్రకటించటం హర్షనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు చిన్నూ పటేల్, జాదవ్ సంతోష్ నాయక్, అంబాజీ, బాపురావు, జైతు పటేల్, మామిక్రావు, మాలవత్ బిక్కు, కిసన్, తుకారాం, బాబులాల్, సూర్యబాను, సుంగు పటేల్, బాధ్య నాయక్, రమేష్, ప్రెందస్, నరేశ్ చవాన్, దరసింగ్, సంతోష్, దొందూరావు, జంగూ, లక్మన్, ప్రెమ్సింగ్, ఆనంద్, తదితరులు ఉన్నారు

# అన్నాబావు సాఠె ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం :

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :



ఖానాపూర్ (ఉట్నూర్ )జులై 18(తరణం బ్యూరో )సాహిత్య సమ్రాట్ లోక్ సాహిర్ అన్నాభావు సాఠె ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలో అన్నాభావు సాఠె 55వ వర్ధంతిని పురస్కరించుకొని అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అన్నాబావు సాఠె ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ఓ సామాన్య కుటుంబంలో జన్మించి తాడిత పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేశారన్నారు. దళితుల హక్కుల కోసం గళమెత్తిన మహానాయకుడని అన్నారు. సమాజాన్ని జాగృతం చేయడం కోసం నవలలు-(కాదంబరిలను) రాశారని తెలిపారు. ఆయన కొందరి వాడు కాదని అందరి వాడని,ఆ మహనీయుడి బాటలో నడవాలని పిలుపు నీచ్చారు.సబ్బండ వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. త్వరలో దళితుల సమస్యలను పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి పంపిణీ



రాజంపేట.జులై 18 (తరణం ప్రతినిధి ) లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరసింహారాజు ఆర్థిక సహకారంతో గురువారం మండల పరిధిలోని పోలి గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పోలి గిరిజన కాలనీలో గత 20 సంవత్సరాలుగా విద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతోందని, విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి దేశానికి, సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి పిడికిటి సంతోష్, కోశాధికారి కె.ఎస్ నరసింహ,క్లబ్ సీనియర్ ప్రతినిధి షేక్ అబ్దుల్లా, పెనిగలపాటి చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రమణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పట్ల జిల్లాలోని బ్యాంకు మేనేజర్లతో సమావేశంలో జిల్లా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జులై 18(తరణం బ్యూరో ) ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పథకానికి ఇబ్బందులు కలక్కుండా మెలగాలని నిర్మల్ జిల్లా కలెక్టర్అభిలాష అవినవ్ అన్నారు రైతు రుణ మాఫీ - 2024 కు సంబంధించి జిల్లా లోని వివిధ బ్యాంకు శాఖల మేనేజర్ లతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా కుటుంబానికి 2 లక్షల రూపాయల వరకు రుణ మాఫీ అమలుకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించబోతున్నారని తెలిపారు. మొదటి దశలో రూ 1 లక్ష వరకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రుణమాఫీ కి సంబంధించిన నిధులు రైతు ఖాతాలలో జమ చేయటం లో ఎటువంటి సమస్యలు లేకుండా బ్యాక్ మేనేజర్ లు వ్యవసాయ శాఖాధికారులతో కలిసి పని చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 30 వేల 1 వంద 6 మంది రైతులకు రూ. 171 . 76 కోట్లు మొదటి దశ రుణ మాఫీ కింద జమ చేయడం జరుగుతుందని, ఎలాంటి సమస్యలు తలెత్తే ఆస్కారం లేకుండా అధికారులంతా సమన్వయము తో పని చేయాలని ఆదేశించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ తో పాటు వివిధ బ్యాంకు శాఖాధికారులు పాల్గొన్నారు.

# ముదిరాజులను ఏ గ్రూపులోకి మార్చాలని తాసిల్దార్ కు వినతి.



అల్లాదుర్గం (తరణం విలేఖరి)జూలై 18. రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకుల పిలుపుమేరకుముదిరాజుల ను బిసి .డి గ్రూప్ నుండి బిసి ఏ గ్రూపులోకి మార్చాలని కోరుతూ మెదక్ జిల్లా అల్లదుర్గంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనకంటి భూమయ్య ఆధ్వర్యంలో ముదిరాజులు అల్లాదుర్గం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజులు ఆర్థికంగా సమాజంలో అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న హయాంలో 19-02-2009 ముదిరాజులను బి సి "డి" గ్రూప్ నుండి బీసీ "ఏ" గ్రూపులోకి మార్చాలని సుప్రీంకోర్టు ఆదేశాల జారీ చేసినప్పటికీ, నేటికీ వరకు అమలు కాకపోవడం విచారకరం అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని, విద్యలో ఎంతో వెనుకబడిన ఉన్న కారణంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100% మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టాలి లేదా దానికి సమానమైన నగదును సొసైటీలకు అందజేయాలని కోరారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలని ప్రభుత్వాని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మహా సంఘం ఉపాధ్యక్షులు భవాని అంజయ్య,అల్లాదుర్గం గ్రామ సంఘం అధ్యక్షుడు మురాడి రాములు, మండల ముదిరాజ్ సంఘం నాయకులు పల్లె గడ్డ రాజు, దొంత లక్ష్మయ్య, గోండ్ల సాయిలు, నీల్ల బేతయ్య, అప్పాజీపల్లి కృష్ణ, బి శంకర్, మందపురం రాములు, బాయి మీద నర్సింలు, బోయిని గోపాల్, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా వనమహొత్సవం

## ..డైరెక్టర్ హరి కృష్ణరెడ్డి




పఠాన్ చేరు, జూలై 18 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ బొల్లారం లో గల శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా వనమహొత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ వనమహొత్స కార్యక్రమంలో భాగంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులతో పాఠశాల అధ్యాపకులు కలిసి ఈమొక్కలను నాటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిఒక్కరు ఒకొక్క మొక్కను పాఠశాలకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ..ప్రస్తుతం వెలువడుతున్న కాలుష్యం నుండి మనం విముక్తి పొందడానికి భావి తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులకు మొక్కలు ఎలా నాటాలి, వాటి అవశ్యకత ఏంటి, వాటి ఉపయోగాలు ఏంటి అని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థుల చేతుల మీదుగా మొక్కలు నాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

## రుణమాఫీ సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ (దాస్తురా బాదు, కడం జన్నారం )జులై 18(తరణం బ్యూరో ) రైతును రాజును చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో రైతు రుణమాఫీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు ఉట్నూర్ జన్నారం దస్తురాబాద్ కడెం ఖానాపూర్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలు మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో పాలాభిషేకం చేశారు.అనంతరం రైతు వేదికలో రైతుల తో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.తొలి విడతలో భాగంగా నేడు 1 లక్ష రూపాయల రుణమాఫీ చేయనున్నట్లు పేర్కొన్నారు.విడతల వారీగా రుణమాఫీ చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో రైతుల సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి పనులను చేస్తామని అన్నారు. ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి రైతువేదిక కేంద్రంలో వీడియో కాన్ఫరెన్సో ఎమ్మెల్యే తో పాటు పలువురు నియోజకవర్గ నాయకులు వ్యవసాయ అధికారులు రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి



కడప, జూలై 18 ( తరణం ప్రతినిధి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎఫ్ఏసి సెక్రటరీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి - కె ప్రత్యూష కుమారి లు సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు కడప నగరం మరియాపురం నందుగల సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి - సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, హెల్మెట్ ను నిర్లక్ష్యం చేయకండి మీకోసం మరియు మీకోసం నిరీక్షిస్తున్న వారికోసం, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, అతివేగం ప్రాణానికి ముప్పు అని గ్రహించి గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు, సెక్షన్ 129/194 డి మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ చట్టము, సెక్షన్ 304- ఏ ఐపిసి, 196 ఆఫ్ బి ఎన్ ఎస్ యాక్ట్, 180, 181, 183, 184, 185, రూల్ 167-%ూ% ప్రకారం రోడ్డు భద్రతకు సంబంధించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమెరా, క్లోజ్డ్ సర్క్యూట్, టెలివిజన్ కెమెరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమెరా, తదితర టెక్నాలజీ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతకు వాడుతున్నట్లు తెలిపారు, హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరము, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.అనంతరం ర్యాలీ సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల నుండి మరియాపురం రోడ్డు వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థినీ విద్యార్థులు, పారా లీగల్ వాలంటరీలు, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసమూర్తి, లెక్చరర్లు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి





కడప, జూలై 18 (తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎఫ్ఏసి సెక్రటరీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి - కె ప్రత్యూష కుమారి లు "ద్విచక్ర వాహనాలు, పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు "వన్ కె వాక్"కడప నగరం ఐటిఐ సర్కిల్ నుండి బిల్టప్ సర్కిల్ వరకు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి - సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, సెక్షన్ 129/194 డి మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ చట్టము, సెక్షన్ 304-ఏ ఐపీసీ, 196 ఆఫ్ బి ఎన్ ఎస్ యాక్ట్, 180, 181, 183, 184, 185, రూల్ 167-ఏ ప్రకారం రోడ్డు భద్రతకు సంబంధించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమెరా, క్లోజ్డ్ సర్క్యూట్, టెలివిజన్ కెమెరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమెరా, తదితర టెక్నాలజీ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతకు వాడుతున్నట్లు తెలిపారు, హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరము, మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి, మనము హెల్మెట్ వాడి నలుగురికి ఆదర్శంగా ఉండాలి, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు. ఈ వన్ కె వాక్ లో న్యాయవాదులు, పోలీసు అధికారులు, విద్యార్థులు, పారా లీగల్ వాలంటరీలు, ప్యానల్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఎన్జీవోలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు బార్ ప్రెసిడెంట్ జి.గుర్రప్ప, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హరిబాబు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం తిమ్మయ్య, కోర్టు కానిస్టేబుల్ పుల్లయ్య, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు సురేష్ సహాయం, శ్రీనివాసులు శిరీష, ఈశ్వరయ్, దశరథ రామిరెడ్డి, కోర్టు సిబ్బంది, శ్రీహరి డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# తనయుడి చేతిలో తండ్రి హతం.

**ఆస్తిలో వాటా ఇవ్వలేదని కారుతో ఢీకొట్టి హతమార్చిన కొడుకు.**

**కొద్దిరోజులుగా ఇద్దరి మధ్య వివాదం.**

**టూటౌన్ పోలీసుల కేసునమోదు.**



మదనపల్లె జూలై 18, (బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తనయుడి చేతిలో ఓ తండ్రి హతమయ్యాడు. ఆస్తిలో వాటా ఇవ్వలేదనే కక్షతో కారుతో ఢీకొట్టి హత మార్చాడు. ఈ విషాదకర సంఘటన బుధవారం రాత్రి మదనపల్లెలో చోటుచేసుకుంది. పట్టణంలోని నీరుగట్టు వారిపల్లె రామాలయం వీధికి చెందిన చిన్న రెడ్డెప్పరెడ్డి(65)వడ్డీ వ్యాపారి. ఈయనకు భార్య చంద్రకళ, ఇద్దరు కుమారులు రఘునాథరెడ్డి, శంకర్ రెడ్డిలు ఉన్నారు. కాగా రఘునాథరెడ్డి గతంలో ఓ ప్రైవేటు కళాశాల లెక్చరర్ గా పనిచేస్తుండగా, శంకర్ రెడ్డి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కాగా ఉద్యోగం పోగొట్టుకొని ఖాళీగా ఉన్న రఘునాథరెడ్డి ఆన్ లైన్ ట్రేడింగ్ ద్వారా వ్యాపారాలు నిర్వహిస్తూ మొత్తం రూ.16లక్షలు అప్పులు చేశాడు. అయితే సకాలంలో అప్పులు చెల్లించక పోవడంతో రుణదాతల నుంచి వేధింపులు ఎక్కువ య్యాయి. ఈక్రమంలో ఆస్తిలో వాటా ఇవ్వాలని కొద్దిరోజులుగా తండ్రిని వేధిస్తున్నాడు. దీంతో ఇద్దరి మధ్య ఆస్తి వివాద గొడవలు జరుగు తున్నాయి. పైగా తండ్రిపై కక్ష పెంచుకున్నాడు. ఇదిలావుండగా బుధవారం సాయంత్రం చిన్నరెడ్డప్పరెడ్డి స్థానిక బైపాస్ రోడ్డులో వాకింగ్ చేస్తుండగా పథకం ప్రకారం రఘునాథరెడ్డి కారుతో ఢీకొట్టి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని తీసుకెళ్లి వీవర్స్ కాలనీలో పడేసి, ఘటనపై కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పాడు. వారు పోలీసులకు సమాచారం అందించడంతో హత్య ఉదంతం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. ఆస్తిలో వాటా ఇవ్వలేదనే కక్షతో రఘునాథరెడ్డి తన తండ్రిని హత్య చేశాడని చిన్న కుమారుడు శంకర్ రెడ్డి ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన మదనపల్లెలో కలకలం రేపింది. పైగా చర్చనీయాంశమైంది. ఈ మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు చెప్పారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి



సిద్ధవటం: జూలై 18(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ కింద రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత 12 ఏళ్లుగా పనిచేస్తున్న ఆర్ట్ క్రాఫ్ట్ ఫిజికల్ హెల్త్ పార్ట్ టైం ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం (రిజిస్టర్ 138/2017) రాష్ట్ర నాయకులు హాజీ మలగ్, దేవిడ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను, ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ ను కోరారు. అమరావతి లోనే రాష్ట్ర సచివాలయంలో బుధవారం రాష్ట్ర నాయకులు వారిద్దరినీ వేర్వేరు గా కలసి వినతి పత్రం అందజేశారు. పార్ట్ టైం ఉపాధ్యాయులకు విధులు, ఫేషియల్ అటెండెన్స్ పైన స్పష్టత ఇవ్వాలన్నారు. హెచ్ఆర్ పాలసీ, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు . తమ వేతనాలను రూ.26 వేలకు పెంచి జీతాలు ప్రతి నెల ఒకటో తేదీన చెల్లించాలని వారు కోరారు

# రాయితీతో నిత్యవసర సరుకులు పంపిణీ

**-సరఫరా చేసిన ఎమ్మెల్యే ఆది,టిడిపి ఇన్చార్జి చదిపి రాళ్ల భూపేష్ రెడ్డి**





ముద్దనూరు, జూలై 18, (తరణం విలేకరి) జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం ఇన్చార్జి చదిపి రాళ్ల భూపేష్ రెడ్డి చేతుల మీదుగా గురువారం నాడు ముద్దనూరులో రాయితీతో నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. నాలుగు రోడ్ల కూడలి నందు గాయత్రి సూపర్ కే మార్కెట్లలో నిత్యవసర సరుకులు బియ్యం కంది బేడలు సబ్సిడీ కింద ఇచ్చేందుకు రెండు స్టాల్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలలోనే రేషన్ షాపులలో నిత్యావసర సరుకులు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ సువర్ణ దేవి,బిజెపి మండల నాయకుడు కటికరెడ్డి మధుసూదన్ రెడ్డి,టిడిపి మండల ఇంఛార్జి చింతా శివరాం రెడ్డి,డి టి వరదకిశోర్ రెడ్డి,బడుగు సురేష్,ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల సమావేశానికి హాజరుకానున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నమయ్య జూలై 18 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లో శుక్రవారం జరిగే చిన్నమండెం మండల సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. హాజరుకానున్నారు..ఉదయం 10.00 గంటలకు చిన్నమండెం ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుంది. ఈ సమావేశానికి గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరై వివిధ శాఖలలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో చర్చించడం జరుగుతుంది.

# పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి

**మొదటి నెల జీతంలో వివాహ కానుకగా ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



అన్నమయ్య జూలై 18 (తరణం బ్యూరో)పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రాయచోటి ఎస్ ఎన్ కాలనీలోని తమ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన మొదటి నెల జీతం నుండి కొంత మొత్తం తీసి ముస్లిం మైనారిటీ కుటుంబంలో జరుగుతున్న వివాహ ఖర్చులకు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత మొత్తం పేదలకు సాయం చేసి ఆదుకోవాలన్నారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి తమ కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వస్తున్న ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారి వద్ద నుండి వినతి పత్రాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు

**-జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో**
**జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**





కడప, జూలై 18 (తరణం బ్యూరో) : దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలాని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేనికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సై ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో నమోదైన కేసుల స్థితిని కూడా ఒకసారి తిరిగేయాలని జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు. సామాజిక రుగ్మతలను దూరం చేసి.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతినెలా 30వ తేదీన నిర్వహించే మానవ హక్కుల దినోత్సవం నాడు.. ఒక్కో మండలంలోని ప్రధాన పాఠశాలలో విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు, ఆయా ప్రాంతాల్లోని ప్రజప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదుకాకుండా అవగాహనా పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు.. బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం సంబంధిత కేసుల అంశాలను.. ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్ల ఆర్.డి.ఓ లు సంబందిత డిఎస్పీలు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, ఎస్సి కార్పొరేషన్, మైనరి కార్పోరేషన్ ఈడి డా.వి. బ్రహ్మయ్య, కమిటీ సభ్యులైన సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

**-జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశంలో**
**జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్**
**-100 యూనిట్లకురూ.1099.62 లక్షల మేర రాయితీలు మంజూరు.**



కడప, జులై 18 (తరణం బ్యూరో) : జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులకు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ డిఐఈపిసి సభ్యులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరచాలన్నారు. పరిశ్రమలు జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని.. ఆ దిశగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఆ దిశగా.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడడంతో పాటు.. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు సహకరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2020-23 ప్రకారం బడుగు వికాసం ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 3 యూనిట్లకు 10.57 లక్షలు రాయితీ ఇవ్వగా పారిశ్రామిక అభివృద్ధి పాలసీ 2023 -27 బడుగు వికాసం ఎస్సీ,ఎస్టీ క్యాటగిరీకి సంబంధించి 70 యూనిట్లకు గాను 1020.49 లక్షల రాయితీకి ఆమోదం తెలిపగా, జెనరల్ , ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు పవర్ కాస్ట్ రియంబర్స్మెంట్,ఇంట్రెస్ట్ సబ్సిడీ రియంబర్స్మెంట్ కి సంబంధించి 27 యూనిట్లకు గాను 68.56 లక్షలు కలిపి. మొత్తం 100 యూనిట్లకు గాను.. రూ.1099.62లక్షల రాయితీ మొత్తం విడుదలకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, ఐ పివోలీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జనార్దన్, డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ శ్రీకాంత్ నాయక్, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ ధర్మారావు, డిపిఓ ప్రభాకర్, డిటిఓ మీరా కుమార్ ప్రసాద్, డిక్కీ కోఆర్డినేటర్ శివ శంకర్, ఏపీఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలి

**-లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు**
**-బాల్య వివాహాల నిర్మూనలకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి**
**-బాల్య వివాహాలు జరిపిన వారి పై కఠిన చర్యలు**
**-పిసి పీఎన్డిటీ పై.. డీఎల్ ఎంఎంఏఏ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి**






కడప, జులై, 18 (తరణం బ్యూరో) : సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని, లింగ వివక్షతను చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని స్పందన హాలులో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధ్యక్షత న పిసి పీఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన) పై..సమావేశం జరిగింది. డిఎంహెచ్ఓ డా. కె. నాగరాజు, పిసి పీఎన్డిటీ జిల్లా నోడల్ అధికారి డా. ఉమ మహేశ్వర కుమార్.. సంబంధిత అధికారులతో.. డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రప్రియేట్ అథారిటీ (డీఎల్ ఎంఎంఏఏ) కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ... బాలల లింగ నిస్పతిని గమనిస్తే.. బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలకు కారకులైన వారికి చట్టపరమైన శిక్షను కూడా విధించడం జరుగుతోందన్నారు. స్కానింగ్ సెంటర్లలోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, బ్రూన హత్యలు చేయడం.. ఆడ పిల్ల వద్దంటూ.. కుటుంబంలో ఎవరైనా వేధింపులకు గురి చేస్తున్నట్లు సంపూర్ణ ఆధారాలతో తమకు తెలియ జేయవచ్చున్నారు. లింగ వివక్ష జరుగుతోందని, బాధితురాలు కానీ, కుటుంబ సభ్యులు కానీ, ఇతరులు కానీ.. తగు ఆధారాలతో తమ దృష్టికి తీసుకు వస్తే.. వారికి పారితోషికాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. లింగ వివక్షతపై వ్యతిరేకిస్తూ, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేసే వారికి పిసి పీఎన్డిటీ కమిటీ అండగా వుంటుందన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి.. కఠినమైన శిక్షను అమలు చేయాలన్నారు. ఎక్కడైనా, ఎవరైనా.. లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, బ్రూణహత్యాలు, గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా.. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన ,ాగస్వామ్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ప్రస్తుతం బాల్యవివాహాల నిర్ములన పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై బాల్యవివాహాలను ఆపాలని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్న ట్లు తెలిసిన వెంటనే సమాచారం అందించాలని అన్నారు. బాల్య వివాహాలు జరిపిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లలోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, బ్రూన హత్యలకు సహకరించిన వారికి కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో పిసి పీఎన్డిటీ సభ్యులు అయిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి , డిసిహెచ్ ఎస్ హిమదేవి, పోలీసు అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు




కడప, జులై 18(తరణం ప్రతినిధి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకుకడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎఫ్ఏసి సెక్రటరీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి - కె ప్రత్యూష కుమారి లు సూచనల మేరకు “ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు కడప రైల్వే స్టేషన్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి - సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, హెల్మెట్ ను నిర్లక్ష్యం చేయకండి మీకోసం మరియు మీకోసం నిరీక్షిస్తున్న వారికోసం, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, అతివేగం ప్రాణానికి ముప్పు అని గ్రహించి గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మేనేజర్, రైల్వే సిబ్బంది, పోలీసు సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.